క్లుప్తంగా

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

భువనగిరిటౌన్ : వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వడిచేర్ల లక్ష్మి, పచ్చాల హేమలత జగన్ మోహన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడిచేడులో వైద్యశిబిరం

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ నిరంజన్‌వలి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎం.హేమంత్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ ఎడ్ల దివ్యశ్రీ, కార్యదర్శులు శోభన్, రమేష్ పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో వరల్డ్ ఫార్మసీ డే వేడుకలు

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో బుధవారం వరల్డ్ ఫార్మసీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు, ఉపన్యాస , క్విజ్ పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రియాంక, అనిత, సాహితి, ఇస్మాయిల్, పారిజాత, దివ్య, సుజాత, అమూల్య, అమర్నాద్, నాగరాజు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పీఆర్‌టీయూ మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఇటికాల మణిపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా పులిచింతల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా సిరికొండ నర్సింహారావు, అసోసియేటెడ్ అధ్యక్షునిగా రాంమూర్తి, ఉపాధ్యక్షురాలిగా ఎం. అనిత, కార్యదర్శులుగా ఎం. కృష్ణ, రోహిణిబాయి ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ఎంఈఓ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, యాదగిరి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
గుండాల : మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంపాల రాజు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు బాలరాజు, అసోసియేట్ అధ్యక్షుడిగా గవ్వల మల్లేషం, కార్యదర్శిగా కూరెళ్ల రవి, మహిళా విభాగం కార్యదర్శిగా ఉమారాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పురుగుల రాములు, గవ్వల అమరేందర్, ఎల్లయ్య, రమేష్, మంద కృష్ణయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

భువనగిరి రూరల్ : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ బార్గవి అన్నారు. మండలంలోని నందనం గ్రామంలో జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నందనం అంగన్‌వాడీ కేంద్రం-2, సింగిరెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం వంద రోజుల సంకల్ప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిఖిత, ఫైనాన్షియల్ లిటరసీ మనీషా, అంగన్‌వాడీ టీచర్లు రచ్చ కృష్ణవేణి, పుష్ప, వసుందర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

వలిగొండ : మత్తు పదార్థాలకు బానిస కావొద్దని జిల్లా ప్రోగ్రామ్ వైద్యాధికారి సుమన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం మండలంలోని సంగం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలు, డ్రగ్స్, మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యురాలు జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ ప్రతినిధులు మార్కెట్‌లో ఉత్పత్తి అవుతున్న వస్తువులు వాటి నాణ్యత, ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఐఎస్ ప్రతినిధులు ప్రభాకర్, శ్రీకాంత్, ఎంఈఓలు సురేష్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, గైడ్ టీచర్ ప్రతిమ పాల్గొన్నారు.

వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని వినతి

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని, ఆస్పత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలని కోరుతూ పలువురు సీపీఎం నాయకులు బుధవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేక అశోక్‌రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం నాగటి ఉపేందర్, కందుల హన్మంత్,, బాలరాజు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణ

గుండాల : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణ చెరువును తలపిస్తోంది. చిన్నపాటి వర్షం కురిసిన పాఠశాల ఆవరణంతా ఇలా వర్షపు నీటితో నిండిపోతుంది. వర్షం కురిసిన ప్రతిసారి పాఠశాల ఆవరణ వర్షం నీటితో నిండిపోయి రోజుల తరబడి నిల్వ ఉంటుండం, పాఠశాల ఆవరణ చౌడు నేల కావడంతో నీరు భూమిలోకి ఇంకకుండా బురదమయంగా మారుతుండడంతో విద్యార్థులు ప్రార్థన చేయలేక, ఆటలు ఆడలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వ ఉండడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో మొరం పోయించి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



వర్షపు నీటితో ఉన్న మోడల్ స్కూల్ ఆవరణ

అంతా మా ఇష్టం.. మమ్మల్ని ఆపేదెవరు?

భువనగిరిటౌన్ : నంబర్ ప్లేటు లేకుండా కొందరు వాహనదారులు తమ వాహనాలను పట్టణంలో ఇష్టానుసారంగా నడుపుతున్నారు. రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం.. పోలీస్ శాఖవారు చూసి చూడనట్లు వదిలేస్తుండడంతో నంబర్ ప్లేటు లేకుండా వాహనాలు నడిపే వాహనదారుల తీరు మితిమీరుతోంది. అంతా మా ఇష్టం.. మమ్మల్ని ఆపేదెవరనట్లుగా వ్యవహరిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ అమర్చాల్సి ఉన్నా అవేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు నంబర్ ప్లేటు లేకుండా.. చిన్నగా.. అస్పష్టంగా ,గజిబిజీ రాయించి ఉన్న నంబర్లతో వాహనదారులు రోడ్లపై రయ్.. రయ్ మని దూసుకుపోతున్నారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలతో నేరాలు చేసేందుకు ఎక్కువ అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. నంబర్‌ప్లేట్ లేని వాహనాలు నడిపే వారిని కట్టడి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి కేసులు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు.



నంబర్ లేని వాహనాన్ని నడుపుతున్న వాహనదారుడు

కొనసాగుతున్న ‘స్వచ్ఛతా హీ సేవ’

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని పలు పాఠశాలల విద్యార్థులకు బుధవారం మున్సిపల్ అధికారులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రిసోర్స్ పార్క్‌కు తీసుకెళ్లి ఇంటింటి చెత్త సేకరణ చేసిన తరువాత వాటిని ఏ విధంగా ఎరువుగా తయారు చేస్తారలో వివరించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, హెల్త్ అసిస్టెంట్ రజిత పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భువనగిరి టౌన్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు



యాదగిరిగుట్ట రూరల్: పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

చౌటుప్పల్ : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్లికార్జున హైస్కూల్‌లో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు పరిసరాల శుభ్రత, పర్యావరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పర్యావరణంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి, కౌన్సిలర్ సందగళ్ల విజయ, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు ఆఫీసర్ ధనమ్మ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వీధులను శుభ్రం చేశారు. అనంతరం ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. పచ్చదనం పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాడుదామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వైద్యపరీక్షలు

మోటకొండూర్: స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సఫాయి మిత్ర సురక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మంది గ్రామపంచాయతి సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, వైద్యులు విజయ్, ఎంపీఓ చంద్రశేఖర్, భవాని, శ్రీనివాస్ పాల్గొన్నారు.
బొమ్మలరామారం : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం పంచాయతీ కార్మికులకు మండల ప్రాథమిక వైద్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హర్ష, బీబీనగర్ ఏయిమ్స్ వైద్యులు వినయ్, వరుణ్, జిల్నిక్, సబ్ యూనిట్ అధికారి నర్సయ్య, హెల్త్ సూపర్‌వైజర్ జనార్దన్, సుమతి, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, నూర్జహన్, పంచాయితీ కార్యదర్శులు పద్మజ, అమిత్, పవన్, వెన్నెల పాల్గొన్నారు.
గుండాల : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ హైమావతి, ఎంపీడీఓ దేవిక, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ ధనుంజయ్, రాజు, బాలలక్ష్మి, సరిత, విజయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
యాదగిరిగుట్ట రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులకు మెరుగైన వైద్య అందించేందుకు కృషి చేస్తామని ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా మీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో బుధవారం వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ విలియమ్ కేరి, పావని, ఎంపీఓ సలీమ్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

వలిగొండ : భూదాన్‌పోచంపెల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసి ఐదు రోజులు గడుస్తున్నా నిందితులను ఇంతవరకు పట్టుకోలేకపోతున్నారన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుని నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండు కృష్ణ, కూచిమల్ల నాగేష్, సాయిని యాదగిరి,పల్లెర్ల రామచందర్ మాదిగ, సుక్క శ్రీకాంత్,రాపోలు పవన్ కుమార్, శ్రీను, జహంగీర్, అంజయ్య, లక్ష్మయ్య, లింగస్వామి, నరసింహ, బూడిద భాస్కర్, రాపోలు కృష్ణ, రాపోలు మల్లేష్, మాదుగుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి బుధవారం తనిఖీ చేశారు. పిల్లలకు అందించే పాలు, బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు విచారణ చేశారు. రిజిష్టర్‌ను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆమె తెలిపారు.



సరుకులను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

మోటకొండూర్: ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్‌లు తండ పాండురంగయ్య గౌడ్, సిల్వేరు బాలరాజు గౌడ్‌ల ఆత్మీయ సన్మాన సభను బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్, ఆ సంఘం మండల అధ్యక్షులు కోల కృష్ణగౌడ్, కోల వెంకటేష్ గౌడ్, కొమ్మగాని దశరథ గౌడ్, గాజుల బాలరాజు, కళ్లెం యాదగిరి, వెంకటేష్, రమేష్, అమరేందర్, శ్రీశైలం, సత్యనారాయణ, ఉప్పలయ్య, బాబు, చంద్రమౌళి పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

వలిగొండ : బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఏలె చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని గోకారం శక్తి కేంద్రం పరిధిలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో ఎదురుగట్ల వెంకటేశం , కట్ట దానయ్య, పబ్బు రమేష్, ఏర్వకృష్ణ, ఎల్లయ్య పబ్బువిజయ్, రాసుమల్లనరేష్, ప బ్బు రాము, బైరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మల మురళీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు రాగటి మత్స్యగిరి, మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు ప్రశాంత్, ఎండీ అబ్బాస్, లోడి వెంకటయ్య, బొంత శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

యువత బీజేపీలో చేరాలి

చౌటుప్పల్ : యువత బీజేపీలో చేరాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, నాయకులు కడారి అయిలయ్య, బాతరాజు గణేష్, పర్నె శేఖర్ రెడ్డి, ఎర్ర గణేష్, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీజేపీ నాయకులు

విధుల్లో అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

రామన్నపేట : విధుల్లో అంకితభావంతో పనిచేస్తేనే తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్ ఖానం అన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపకుడి అవార్డు పొందిన కళాశాల తెలుగు ఉపన్యాసకుడు డాక్టర్ కృష్ణకౌండిన్యను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు అధ్యాపకులు జేసీ బాబు, లక్ష్మీ నీలిమ, సీహెచ్ వెంకటేశ్వర్లు, సునీత, ఎం.అనిత, రత్నమంజుల, డి.కిషన్, ఎం.బ్రహ్మం, ఎం.రవీందర్, ఆర్.శ్రీను పాల్గొన్నారు.



కృష్ణకౌండిన్యను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు

రైతుల సంక్షేమమే ధ్యేయం

ఆత్మకూరు(ఎం): రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో జరిగిన పాలక వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పంట రుణాల కోసం తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించాలని కోరారు. పంట రుణమాఫీ అయిన రైతులు పంట రుణాలు తిరిగి పొందాలన్నారు. రైతులకు అందుబాటులో యూరియా, విత్తనాలను ఉంటున్నాయన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్ తో పాటు డైరెక్టర్‌లు ఎగ్గిరి యాదగిరి, నిర్మల, పంజాల వెంకటేష్, సీఈఓ యాస కిరణ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

బీబీనగర్: బీజేపీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఉప్పలాచారి కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు నరోత్తమరెడ్డి, జంగ్గారెడ్డి, అచ్చయ్యగౌడ్, ప్రభాకర్, విజయ్‌భాస్కర్, గోపాల్‌రెడ్డి, పాండు, శ్రీకాంత్, రమేష్, ఐలయ్య పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

మోత్కూరు : మండల కేంద్రంలో బుధవారం ఖమ్మం వరద బాధితుల కోసం నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల జిల్లా అధ్యక్షుడు కొమ్మనబోయిన మహేష్, విష్ణు, జ్యోతి, తిరుమలేష్, సత్తయ్య, యాదగిరి, అంజయ్య, మహేష్, సోమజాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1977 - 78బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బందారపు లింగస్వామి, రవీందర్ రెడ్డి, చంద్రమౌళి, బాలశౌరి, నాగిరెడ్డి, శ్రీధర్ రావు, రవీందర్, యాదయ్య, భాను ప్రకాష్ రెడ్డి, దంతూరి సత్తయ్య, పాలు నాగయ్య, శ్రీరంగం, శంకర్, రాజమల్లేశం అబ్దుల్ సమ్మద్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు చేనేత సంఘం నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర చేనేత జౌళిశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత జనసమాఖ్య రాష్ట్ర నాయకులు చింతకింది రమేష్, జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, నాయకులు ఆటిపాముల నాగేష్, మంగళపల్లి శ్రీహరి, బింగి భాస్కర్, కస్తూరి భిక్షపతి, రాపోలు సత్యనారాయణ పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

భువనగిరి : పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. బుధవారం బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త దీన్ దయాళ్ అని కొనియాడారు. పాంచజన్య పత్రికను నిర్వహించి ప్రజలను చైతన్యం చేసిన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్ల నర్సింగ్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, నీలం రమేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు రత్నపురం శైలం, బలరాం , శ్రీనివాస్ పాల్గొన్నారు.
చౌటుప్పల్ రూరల్: మండలంలోని ధర్మాజీగూడెం గ్రామంలో జన సంఘ్ వ్యవస్థాపకుడు దీన్‌దయాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గునుగంటి స్వామిగౌడ్, పిసాటి దామోదర్‌రెడ్డి, గుర్రం రవీందర్, లింగస్వామి, పెద్దులు, నర్సిరెడ్డి, శబరి తదితరులు పాల్గొన్నారు.
మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, శ్రీనివాస్, మల్లేషం, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, ఎడ్ల రాము, నల్ల మాశిరెడ్డి, పోల్కం శివ, నర్సయ్య, వారాల సందీప్ పాల్గొన్నారు.
సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్విరాజు, దోనూరి వీరారెడ్డి, బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జక్కలి రాజు, భాస్కరా నరసింహ, నందగిరి జగత్‌కుమార్,యాదగిరి, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీను, గిరిబాబు, నర్సింహ, విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.
మోటకొండూర్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం పండిట్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు తండ కృష్ణ గౌడ్ , నాయకులు చిర్ర రవీందర్, మల్గ అశోక్, ఆలేటి నాగరాజు, భూమండ్ల సతీష్, శనిగరం ప్రదీప్, మల్గ నవీన్ పాల్గొన్నారు.



భువనగిరి : దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్ రూరల్ : దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న గొంగిడి మనోహర్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

ఎన్నికల హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల హామీలు అమలు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మాయిపల్లిలో బుధవారం ఆ పార్టీ శాఖ మహాసభను నిర్వహించారు. పార్టీ కార్యదర్శిగా బండి రవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన కృష్ణ , నాయకులు పర్వత్ బాలకృష్ణ, బండి వెంకటేష్, ఎట్టయ్య పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

మోటకొండూర్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జయరాములు, కొమ్మగాని దశరథ, సర్వయ్య, చిన్నబత్తిని రోహన్, కొల్లూరి సుధాకర్, పోషయ్య పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

మోత్కూరు : ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలనిసీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో బుధవారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ రాములమ్మ, కూరపాటి రాములు, కూరెళ్ల నర్సింహ, మెతుకు అంజయ్య, ఎండీ తహేరా, కందుకూరి నర్సింహ, గుండు మచ్చగిరి, పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన రవి, స్వామి, ప్రవీణ్, భిక్షపతి, ఆంజనేయులు, జహంగీర్, యాదమ్మ, పూలమ్మ, బాలమణి పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

చౌటుప్పల్ రూరల్: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అన్నారు. మండలంలోని పెద్ద కొండూర్ గ్రామంలో సీపీఎం గ్రామశాఖ మహాసభను బుధవారం నిర్వహించారు. అనంతరం గ్రామశాఖ నూతన కార్యదర్శిగా జక్కిడి రమణారెడ్డి, సహాయ కార్యదర్శిలుగా కృష్ణారెడ్డి, సంజీవ లక్ష్మయ్య, గూడూరు మురళిధర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, జక్కిడి రాంరెడ్డి, యాదయ్య, జక్కిడి అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణలో రైతులు పండించే అన్ని రకాల వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలోని ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సమావేశంలో ఈర్లపల్లి ముత్యాలు, రాంచంద్రారెడ్డి, మధు, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మోత్కూరు : మున్సిపల్ శాఖలో వార్డ్ ఆఫీసర్లుగా, జూనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న తమను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని కోరుతూ పూర్వ వీఆర్‌ఏల ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.ప్రవీణ్, ఎం.అయిలయ్య, అనిత, జగదీశ్వర్, బి.వీరస్వామి తదితరులున్నారు.

రేపు చేనేత సహకార సంఘం సర్వ సభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 27న పట్టణ కేంద్రంలోని చేనేత డై హౌజ్‌లో పోచంపల్లి చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

యాదగిరిగుట్ట: మండల విద్యాధికారిణిగా శరత్ యామిని బుధవారం బాధ్యతలను స్వీకరించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జీహెచ్‌ఎంగా శరత్ యామిని విధులు నిర్వహిస్తున్నారు. ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఎంఆర్‌సీ అధికారులు, సిబ్బంది సన్మానించారు.
అడ్డగూడూరు : మండలంలోని డి. రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హెచ్‌ఎం ఎస్. సబిత బుధవారం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు హెచ్‌ఎంలు సత్తమ్మ, రాజవర్ధన్ రెడ్డి , పద్మ ,ఎల్‌డీఓ క్రాంతి, ఐఈఆర్‌పి షాజహాన్, ఉపాధ్యాయలు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.
రామన్నపేట : మండల ఇన్‌చార్జ్ విద్యాధికారిగా గవ్వ జ్యోతి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమెకు ప్రభుత్వం ఇన్‌చార్జ్ ఎంఈఓగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఆమెను ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు.
బొమ్మలరామారం: మండలంలోని నాగినేనిపల్లి జెడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న రోజారాణి బుధవారం ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేపాక గిరిధర్ రెడ్డి, కృష్ణమూర్తి, అజయ్, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంఈఓ భాస్కర్ కు సన్మానం

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సుంకోజు భాస్కర్‌ను బుధవారం పలువురు సన్మానించారు. ఈకార్యక్రమంలో బత్తిని సహదేవ్, భాస్కర్, కాసుల వెంకటేశం, మైసొల్ల యాదగిరి, మత్స్యగిరి, లక్ష్మయ్య, నరసింహ, దుర్గ, ఉపాధ్యాయులు జిలాని, నాగేందర్, స్వామి రాజ్ పాల్గొన్నారు.